ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 08.01.2026 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీతో పాటు త్వరలో పదోన్నతులు చేపడతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.
2. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ఏప్రిల్ నెలలో ఇవ్వనున్నట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
3. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు స్పష్టం చేశారు.
4. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

తుమ్మల

వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీతో పాటు త్వరలో పదోన్నతులు చేపడతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. ఆయన నిన్న అగ్రి డాక్టర్ల సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అధికారులు 2047 విజన్ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖకు ఏడాదిన్నరలోనే లక్ష కోట్ల రూపాయలు వెచ్చించామని.... వ్యవసాయ శాఖ లో అధునాతన సేవలను విస్తరిస్తామని చెప్పారు.

DESK

పొంగులేటి – ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ఏప్రిల్ నెలలో ఇవ్వనున్నట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన నిన్న సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రానున్న రెండు సంవత్సరాల్లో మరో రెండు విడతల్లో ఇళ్లు ఇస్తామని మంత్రి తెలిపారు. లబ్ధిదారులకు దశల వారీగా ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నట్లు శ్రీనివాస రెడ్డి వివరించారు.

DESK

కిషన్ రెడ్డి – బిజెపి

ల్యాండ్ బ్యాంక్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఖజానా నింపుకోవడానికి ఆసక్తి చూపిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.... యూనివర్సిటీల భూములను కాజేయడమే పనిగా పెట్టుకుందని, దీనికోసం మిషన్ మోడ్‌లో పనిచేస్తోందని కిషన్ రెడ్డి

విమర్శించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ యూనివర్సిటీల పురోగతిని రాష్ట్ర ప్రభుత్వం అంధకారంలోకి నెడుతోందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

డెస్క్

విబీ జీ రామ్ జీ - వరంగల్

నైపుణ్యం లేని కూలీల కోసం కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ - విబీ జీ రామ్ జీ - పథకంపై అధికారులు హన్మకొండ, వరంగల్ జిల్లాలలో గ్రామ సభల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. హన్మకొండ జిల్లా వంగర గ్రామానికి చెందిన శ్రీరామోజు శ్రీనివాస్ ఈ పథకం గురించి మాట్లాడుతూ....

(సౌండ్ బైట్.. శ్రీరామోజు శ్రీనివాస్)

పిటిసి వరంగల్

నల్గొండ – గుత్తా సుఖేందర్ రెడ్డి

1969 నాటి తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం, గౌరవ పెన్షన్, ఉచిత వైద్యసదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలంగాణా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చెప్పారు. 1969 ఉద్యమకారుల సంఘం సభ్యులు ఈరోజు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు.

పిటిసి నల్గొండ

బిజెపి - రామచంద్రరావు

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా స్వతంత్రంగా పోటీ చేస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు చెప్పారు. ఈరోజు ఆయన భువనగిరిలో విలేకరులతో మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి

ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదిగిందని.... వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసి అత్యధిక మున్సిపల్ చైర్మన్ పదవులు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి అంతర్గత సమస్యలతో సతమత మవుతోందని... ప్రెస్ మీట్లకే పరిమితమైన ఆ పార్టీకి భవిష్యత్ లేదని రామచంద్రరావు వ్యాఖ్యానించారు.

PTC YDD BNG

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

సిఎస్ రివ్యూ ఆన్ ఫండ్స్

కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని అన్ని శాఖల కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రైజింగ్ 2047 అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పురోగతిపై రామకృష్ణారావు వారికి దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద దాదాపు 4 వేల కోట్ల రూపాయల నిధులు ఇంకా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, వీటి కోసం కేంద్ర సంబంధిత శాఖలతో వెంటనే సంప్రదింపులు జరిపి నెల రోజుల్లోగా ఈ 4 వేల కోట్ల నిధులు రాష్ట్ర ఖజానాకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

DESK

మహబూబ్ నగర్ – సిఎమ్ కప్

గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుందని మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ సూపరిండెంట్ జానకి అన్నారు. మహబూబ్ నగర్ లో ఈరోజు నిర్వహించిన సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఎస్పీ జానకి ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....

(సౌండ్ బైట్ : ఎస్పీ జానకి బైట్)

స్ట్రింగర్ మహబూబ్ నగర్

పొన్నం ఫైర్ ఆన్ కెటిఆర్

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు వాడిన భాష తీవ్ర అభ్యంతరకరంగా ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తారక రామారావులో అసహనం ఏ స్థాయికి చేరిందో అతని మాటలను బట్టి అర్థమవుతోందని ఆయన నిన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని.. కానీ, ఇంతటి నీచమైన భాషను వాడడంతో రామారావు తన గౌరవాన్ని పోగొట్టుకున్నాడని ప్రభాకర్ అన్నారు.

DESK

ఎరువులు - రాజన్న సిరిసిల్ల

ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న బయో ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారిణి వినీత తెలిపారు. ఈరోజు జరిగిన రైతు వేదికలో బయో ఎరువులపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ..

(సౌండ్ బైట్ - వినీత, రూరల్ మండల వ్యవసాయ అధికారిణి)

పిటిసి రాజన్న సిరిసిల్ల

నాగర్ కర్నూల్ – ఎమ్.ఎల్.ఏ

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో గత రెండేళ్లలో దాదాపు వేయి కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. ఈరోజు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... పట్టణంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ముస్లింల షాదీఖానా కోసం 3కోట్లకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు త్వరలో మంజూరు అవుతాయని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి జరిగేలా చూస్తామని రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు.

పిటిసి నాగర్ కర్నూల్

అసిఫాబాద్ కోల్డ్ వేవ్స్

ఆసిఫాబాద్ జిల్లాలో రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. నిన్న రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా తిర్యానీలో 5.9 డిగ్రీలు నమోదు కాగా 11 మండలాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగా, మిగతా నాలుగు మండలాల్లో 11.6 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తీవ్రమైన చలిగాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులు పెరిగిపోయాయి. ఇదే పరిస్థితి ఈ నెల 12వ తేదీ వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.

PTC ASFBD

భద్రాద్రి కొత్తగూడెం – రైతు మేళ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో రేపు రైతు మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో

రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, వివిధ పంటల్లో మెరుగైన సాగు పద్ధతులు వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను స్వీకరించి.. ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.

PTC BDD  KTDM

ఎరువులు – రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువు నిల్వ ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 2 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరాన్ని బట్టి రైతులకు ఎరువుల సరఫరా క్రమంతప్పకుండా అందుతుందని ఇన్ ఛార్జ్ కలెక్టర్ తెలిపారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.